

తాగునీటి గండం

- జూరాలలో పడిపోతున్న నీటి నిల్వలు
- ప్రస్తుతం జలాశయంలో 3.54 టీఎంసీలు
- మే వరకు సరిపోవచ్చని అధికారుల అంచనా
- 2019 పరిస్థితి పునరావృతం అయ్యే అవకాశం?
- ఇప్పటికే గ్రామాల్లో మొదలైన ఎద్దడి
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై కలెక్టర్ ప్రత్యేక ఆదేశాలు

గద్వాల, మార్చి 23: జూరాల ప్రాజెక్టులో నీటి నిల్వలు తగ్గిపోతుండటంతో జోగుళాంబ గద్వాల జిల్లాకు తాగునీటి గండం పొంచి ఉంది. ఈ ఏడాది కృష్ణాబేసిన్‌లో వర్షాలు తక్కువగా కురువడంతో ప్రాజెక్టులలో తగినన్ని నీటి నిల్వలు లేవు. దీంతో తాగునీటికి ఇబ్బందులు లేకుండా.. రబీ పంటకు క్రాఫ్ హాలిడే ప్రకటించారు. అయినప్పటికీ రోజు రోజుకు మండుతున్న ఎండలకు జూరాలలోని నీటి నిల్వలు పడిపోతుండటంతో అధికారులు ఆందోళనకు గురవుతున్నారు. మూడు రోజుల క్రితం పబ్లిక్ హెల్త్ ఈఎన్‌సీ కూడా ప్రాజెక్టును పరిశీలించి, ప్రమాద ఘంటికలను గుర్తించారు. 2019లో వచ్చిన పరిస్థితే మళ్లీ రావచ్చని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం మే 15వరకు తాగునీటికి ఢోకా లేకపోయినా.. వర్షాలు కురిసి ప్రాజెక్టులోకి నీళ్లు వచ్చే వరకు కష్టాలు తప్పేలా లేవు.


జూరాల ప్రాజెక్టులో అడుగంటిన నీరు



గట్టు మండలం ఆలూరులో ట్యాంకర్ ద్వారా సరఫరా చేస్తున్న నీరు

పడిపోతున్న నీటి నిల్వలు

జూరాల ప్రాజెక్టులో ప్రస్తుతం 3.54 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి. రోజూ గద్వాల జిల్లా అవసరాలకు 74 ఎంఎల్‌డీలు అంటే 38 క్యూసెక్కుల నీటిని తాగునీటికి వాడుతున్నారు. అదేవిధంగా వనపర్తి జిల్లాకు కూడా ఇక్కడి నుంచే నీటిని సరఫరా చేస్తున్నారు. ఇవి కాకుండా మండుతున్న ఎండలకు రోజూ 150 క్యూసెక్కుల నీళ్ల ఆవిరి అవుతున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో ఆవిరయ్యే నీళ్లు 200 క్యూసెక్కుల చేరొచ్చు. అదే విధంగా జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ఆధారంగా సాగు చేసిన పంటలకు 200 క్యూసెక్కుల నీటిని అందిస్తున్నారు. దీంతో ప్రాజెక్టులోని నీళ్లు రోజురోజుకు తగ్గిపోతున్నాయి. మూడు రోజుల క్రితం వచ్చిన పబ్లిక్ హెల్త్ ఈఎన్‌సీ ప్రాజెక్టును పరిశీలించి గత ఏడాది నీటి లెక్కలు, 2019లో నీటి లెక్కలు తీసుకెళ్లినట్లు అధికారులు తెలిపారు.

2019 పరిస్థితి పునరావృతం?

జూరాలలో రోజు రోజుకు నీటి నిల్వలు తగ్గిపోతుండటాన్ని చూస్తే 2019లో వచ్చిన పరిస్థితి పునరావృతం కానుందా? అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఆ ఏడాది జూరాల పూర్తిగా డెడ్ స్టోరేజీకి చేరింది. దంతో తాగునీటి అవసరాల కోసం కర్ణాటక ప్రాజెక్టుల నుంచి అప్పటి ప్రభుత్వం మూడు టీఎంసీల నీటిని ఇవ్వాలని కోరింది. నారాయణపూర్ డ్యామ్ నుంచి మూడు టీఎంసీల నీళ్లు వదిలితే నదీలోని గుంతలు నిండుతూ.. జూరాల ప్రాజెక్టుకు వచ్చేసరికి 1.5 టీఎంసీలే వచ్చాయి. ఆ నీటితో అప్పుడు తాగునీటి గండం తప్పింది. ఇప్పుడు కూడా పరిస్థితి దాదాపుగా అలానే ఉంది. అయితే ప్రస్తుతం కర్ణాటక ప్రాజెక్టులలో కూడా నీళ్ల తక్కువగానే ఉన్నాయి. అయితే పరిస్థితి చేయిదాటితే సంగంబండలో ఉన్న 0.70 టీఎంసీల నీటిని నదిలోకి వదిలి, గట్టెక్కొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

నీటి సరఫరా తగ్గుదల

జిల్లాలో మిషన్ భగీరథ పథకం ద్వారా 2018 నుంచి గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల్లోని 313 గ్రామాలకు, మూడు మునిసిపాలిటీలకు మంచి నీటిని సరఫరా చేస్తున్నారు. రోజూ గ్రామీణ ప్రాంతంలో ఒక్కో వ్యక్తికి 100 లీటర్లు, పట్టణ ప్రాంతంలో 135 లీటర్ల చొప్పున 70 ఎంఎల్‌డీల నుంచి 80 ఎంఎల్‌డీల వరకు సరఫరా అవుతోంది. గతంలో రెండు పూటలా నీటిని విడుదల చేసేవారు. కానీ ప్రాజెక్టులో నీటి నిల్వలు తగ్గిపోవడంతో ఓవర్‌హెడ్ ట్యాంకుల నుంచి రోజూ ఒక పూట మాత్రమే నీటిని సరఫరా చేస్తున్నారు. ఒకరికి 100 లీటర్ల నీటిని ఇచ్చే దగ్గర 55 లీటర్ల నుంచి 70 లీటర్ల వరకు పరిమితం చేయడంతో గ్రామాల్లో నీటి కొరత తప్పడం లేదు.

ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి

ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా గ్రామాల్లో నెలకొంటున్న తాగునీటి ఎద్దడిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఎద్దడి లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని కలెక్టర్ బీఎం సంతోష్ ఆదేశించడంతో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అందుకోసం రూ.1.89 కోట్లు కాంటిజెంట్ నిధులు, రూ.1.44 కోట్ల పంచాయతీల టైడ్ నిధులు సిద్ధంగా ఉంచారు. దీంతో ఆర్‌డబ్ల్యూఎస్ పరిధిలో ఉన్న 443 బోర్లు, 302 మోటార్ల మరమ్మతులు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే దాదాపు 80 శాతం మరమ్మతులను పూర్తి చేశారు. అయితే తగ్గిపోతున్న భూగర్భ జలాలతో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. జిల్లా వ్యాప్తంగా సగటున 8.28 మీటర్ల లోతులో నీళ్లు ఉన్నప్పటికీ.. ఉండవెల్లి, కేటీదొడ్డి, గట్టు లాంటి మండలాలో 20 నుంచి 22 మీటర్ల లోతుకు పడిపోయాయి. మొత్తం మీద జిల్లాలో నీటి ఎద్దడిలేకుండా కలెక్టర్‌తో పాటు అధికార యంత్రాంగం పట్టుదలతో పని చేస్తోంది. చిన్న సమస్య ఎదురైనా కలెక్టర్ సీరియస్ యాక్షన్ తీసుకుంటున్నారు. రెండు రోజుల క్రితం ఒక జేఈ, పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేశారు. దీంతో నీటి సరఫరా యంత్రాంగం అప్రమత్తతో పని చేస్తోంది.

ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేశాం



మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని అందిస్తున్నాం. డిమాండ్ ఉన్న చోట బోర్లు, మోటార్ల ద్వార సరఫరా చేస్తాం. ప్రస్తుతానికి ఇబ్బందులు లేవు. నీటి ఎద్దడి వచ్చినా.. ఆటంకం లేకుండా నీటిని అదిస్తాం. ప్రజలు నీటిని పొదవుగా వినియోగిస్తే వేసవి గట్టెక్కుతుంది.

- శ్రీధర్‌రెడ్డి, ఈఈ ఇంట్రా, గద్వాల

నిరాటంకంగా నీటి సరఫరా



వేసవి పూర్తయ్యే వరకు జూరాల ప్రాజెక్టులోని నీళ్ల సరిపోతాయి. ఒకవేళ తక్కువ పడితే సంగంబండ రిజర్వాయర్ నీటిని వినియోగిస్తాం. ప్రస్తుతం నీటి కొరత లేకుండా నిరాటంకంగా సరఫరా చేస్తున్నాం. ఓవర్ హెడ్ ట్యాంక్‌ల సమస్యతో అక్కడక్కడా కొరత ఉన్నా.. వెంటనే పరిష్కరిస్తున్నాం.


- భీమేశ్వర్‌రెడ్డి, ఈఈ గ్రిడ్, గద్వాల

మే వరకు నీటి నిల్వలు సరిపోతాయి



ఎండలు విపరీతంగా ఉండటంతో ఆవిరి ద్వారానే నీటి నిల్వలు త్వరగా తగ్గిపోతున్నాయి. ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు మే నెల వరకు సరిపోతాయి. ఆలోపు వర్షాలు పడితే నీటి గండం తప్పినట్లే.

- ఖాజా జుబేరుద్దీన్, ఈఈ జూరాల ప్రాజెక్టు


జూరాల ప్రాజెక్టులో నీరు అడుగంటి తేలిన ఇసుక

అపరిమితం

- మద్యం దుకాణాల వద్ద బార్‌లను తలపిస్తున్న పర్మిట్ గదులు
- కూర్చోవడానికి కుర్చీలు.. నంజుకోవడానికి మాంసాహారం
- నిబంధనలు ఉల్లంఘిస్తున్నా పట్టించుకోని ఎక్సైజ్‌శాఖ


మహబూబ్‌నగర్‌లోని ఓ మద్యం దుకాణం వద్ద భారీగా షెడ్డు వేసి, కూర్చోవడానికి ఏర్పాటు చేసిన సిమెంటు బెంచీలు

మహబూబ్‌నగర్, మార్చి 23: పరిమితం.. అపరిమితమైంది. వైన్స్ దుకాణాల పక్కన మందుబాబులు నిలబడి మద్యం తాగేందుకు 10/10 చదరపు అడుగులతో పర్మిట్ గదికి అనుమతి ఉండగా.. ఏకంగా బార్‌లను తలపించేలా 800-1200 చదరపు అడుగుల విస్తీర్ణంలో గదులను ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ సకల మర్యాదలు కల్పిస్తూ, బార్‌లకు దీటుగా పర్మిట్ నిర్వహిస్తున్నారు. మద్యం దుకాణాల వేళలు ముగిసిన తర్వాత కూడా మద్యం లభిస్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా ఈ పర్మిట్ గదులను నిర్వహిస్తున్నా ఎక్సైజ్ అధికారులు వాటిజోలికి వెళ్లడం లేదు. మద్యం దుకాణాల నుంచి నెలనెలా ముడుపులు తీసుకుంటున్నందునే వాటిపైపు కన్నెత్తి చూడటం లేదన్న విమర్శలు వస్తున్నాయి.

230 మద్యం దుకాణాలు

ఉమ్మడి జిల్లా వాప్తంగా 230 మద్యం దుకాణాలు ఉన్నాయి. ప్రతీ మద్యం దుకాణం లైసెన్స్ ఫీజుతో పాటు పర్మిట్ గదికి అదనంగా రూ.2 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. ఇదివరకు మద్యం దుకాణం యజమాని అవసరం అనుకుంటేనే పర్మిట్ గదికి డబ్బులు చెల్లిస్తే అనుమతి ఇచ్చే వాళ్లు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత లైసెన్స్ ఫీజుతో పాటు పర్మిట్ గదికి కచ్చితంగా డబ్బులు చెల్లించాలని నిబంధనలు మార్చింది. దాంతో ప్రతీ మద్యం దుకాణం పక్కన పర్మిట్ గది తప్పనిసరి అయ్యింది. గ్రామాల్లో సైతం పెద్ద పెద్ద సిట్టింగ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా కేంద్రంల్లో అయితే పెద్ద ఎత్తున గదులను ఏర్పాటు చేసి, మందుబాబులకు కావలసిన అన్ని ఏర్పాట్లు సమకూరుస్తున్నారు. జడ్చర్లలో అయితే బార్‌కు ఏమాత్రం తీసిపోని విధంగా ఓ పర్మిట్ గదిని ఏర్పాటు చేశారు. మండలాల్లో అయితే పాఠశాల విద్యార్థులకు బెంచీలను ఏర్పాటు చేసిన తరహాలో మందు బాబులకు బెంచీలను సిద్ధం చేశారు.

ఎక్సైజ్ అధికారుల మద్దతు

ఏటా రూ.లక్షలకు లక్షలు లైసెన్స్‌లు కడుతూ బార్‌లు నడుపుతున్నామని, వైన్స్‌షాపుల వద్ద నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పర్మిట్ గదుల వల్ల తమ ఆదాయం దెబ్బతింటుందని బార్ నిర్వాహకులు వాపోతున్నారు. గతంలో పలు మార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా మార్పు కనిపించడంలేదని ఆవేదన చెందుతున్నారు. ఎక్సైజ్ అధికారులు బహిరంగంగానే మద్దతు ఇస్తున్నందునే విచ్చలవిడిగా దందా సాగిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. పర్మిట్ గదుల వల్లే మద్యం దుకాణాల దందా 30 శాతం అదనంగా సాగుతోంది.

నిబంధనలకు పాతర

నిబంధనల ప్రకారం 10/10 విస్తీర్ణంలో పర్మిట్ గదిని ఏర్పాటు చేయాలి. అందులో నిలబడి తాగడానికి రౌండ్ టేబుల్ ఉంచాలి. కూర్చోడానికి కుర్చీలు వేయడం, మందులోకి మంచింగ్‌లకు అనుమతి లేదు. అయితే ఎక్కడా ఈ నిబంధన పాటించడం లేదు. ఏకంగా 1,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో పర్మిట్ గదిని ఏర్పాటు చేసి, పర్మినెంట్ సెటప్ ఏర్పాటు చేస్తున్నారు. రేకులతో భారీ సెట్టింగ్‌లు వేసుకుంటున్నారు. అందులో బెంచీలు, కుర్చీలు, ఫ్యాన్లు సమకూరుస్తున్నారు. ఇక ఘుమఘుమ లాడే నాన్‌వెజ్ వంటకాలను సిద్ధం చేస్తున్నారు. దుకాణం ముందే ఫిష్, చికెన్, బోటి ఫ్రైలను అందుబాటులో ఉంచుతున్నారు. మద్యం ఖర్చుకన్నా నాన్‌వెజ్ ఖర్చు ఎక్కువయ్యేలా నోరూరించే వంటకాలు చేస్తున్నారు.


సిట్టింగ్ కోసం పాలమూరులోని ఓ దుకాణం వద్ద తడకలతో ఏర్పాటు చేసిన షెడ్డు

నన్ను ఓడించేందుకు కుట్రలు చేశారు

- డీకే అరుణకు టికెట్ ఇప్పించిందే నేను
- నేను లోకల్ కాదంటే.. వారణాసిలో మోదీ లోకలా?
- కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి

మహబూబ్‌నగర్, మార్చి 23: కల్వకుర్తిలో తనను ఎమ్మెల్యేను చేశానని డీకే అరుణ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, తనను ఎమ్మెల్యేను చేయలేదని, ఓడించేందుకు ఆ ఎన్నికల్లో ఎన్నో కుట్రలు చేశారని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు, కాంగ్రెస్ మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి ఆరోపించారు. ఆ కుట్రలు ఛేదించుకుని.. కాంగ్రెస్ కార్యకర్తల కష్టం, కల్వకుర్తి ప్రజల ప్రేమతో విజయం సాధించానన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో గద్వాలలో బీజేపీ బీసీ అభ్యర్థిని మోసం చేసి, బంధువైన బీఆర్‌ఎస్ అభ్యర్థి కృష్ణమోహన్‌రెడ్డి కోసం, మక్తల్‌లో బీజేపీ అభ్యర్థికి వ్యతిరేకంగా తన సోదరుడు చిట్టెం రాంమ్మోహన్‌రెడ్డి కోసం పని చేశారన్నారు. అలాగే 2014లోనూ కల్వకుర్తిలో తన ఓటమికి కుట్రలు, కుతంత్రాలు చేశారన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన డీకె అరుణపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మహిళలంటే తనకు గౌరవమని, మహిళా నేతగా ఆమెను గౌరవిస్తున్నానని, తీరు మారకుంటే ఆమె బండారం బయటపెడతానని హెచ్చరించారు. 2009, 2014 ఎన్నికల సమయంలో ప్రదేశ్ ఎలక్షన్ కమిటీలో తాను సభ్యుడిగా ఉన్నానని, ఎవరికి టికెట్ ఇవ్వాలో ఈ కమిటీ సిఫార్స్ చేస్తేనే టికెట్‌లు వస్తాయన్నారు. ఆ లెక్కన గద్వాలలో డీకే అరుణకు టికెట్ ఇప్పించింది తానేనని స్పష్టం చేశారు. పార్టీలో తనకంటే ఆమె జూనియర్ అని, పార్టీలో ఎప్పుడూ ఆమె కన్నా తాను ఉన్నత పదవిలోనే ఉన్నానని చెప్పారు. ఇక ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమైందని భావించిన ఆమె తనను నాన్ లోకల్ అని, ఆమె లోకల్ అనే కొత్త నినాదం తెస్తున్నారని మండిపడ్డారు. జిల్లాలో పలు పార్టీల నుంచి ఓటమి పాలైన ఆమె కాంగ్రెస్‌లో చేరితే పాన్‌గల్ జడ్పీటీసీగా పార్టీ గెలిపించిందని, మరి పాన్‌గల్‌కు ఎలా లోకల్ అయ్యారని ప్రశ్నించారు. ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్ అయితే ఉత్తరప్రదేశ్ వారణాసిలో ఎందుకు పోటీ చేస్తున్నారని, ఆయన నాన్‌లోకల్ ఓటు వేయవద్దని చెప్పగలరా? అని నిలదీశారు. ఈటల రాజేందర్ మల్కాజిగిరికి లోకల్ కాదు ఓటేయవద్దని డీకే అరుణ బహిరంగంగా చెప్పాలని, లేదంటే జిల్లా ప్రజలకు, తనకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లోకల్ అని చెప్పుకునే ఆమె అధికారంలో ఉన్నపుడు పుట్టినగడ్డ నారాయణపేటకు ఏం చేశారని ప్రశ్నించారు. నారాయణపేటకు టెక్స్‌టైల్స్ పార్క్ తేలేదని, సైనిక్ స్కూల్ మంజూరై ఇతర రాష్ట్రాలకు పోతున్నా పట్టించుకోలేదని చెప్పారు. తనను ఎంపీగా గెలిపిస్తే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో నారాయణపేటకు టెక్స్‌టైల్స్ పార్క్, సైనిక్ స్కూల్ తెస్తానన్నారు. రెండేళ్లలో నారాయణపేట-కోడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టి జిల్లాను సస్యశ్యామలం చేస్తామన్నారు. తన వ్యాఖ్యలపై ఎవరు బహిరంగ చర్చకు వచ్చినా సిద్ధమన్నారు. సమావేశంలో నాయకులు వినోద్‌కుమార్, జహీర్ అక్తర్, సీజే బెనహర్ తదితరులు పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న వంశీచంద్‌రెడ్డి

నీడ కోసం టెంట్లు..

ఎండకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

'నిలువ నీడ కరువు' అనే శీర్షికన ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై 'ఆంధ్రజ్యోతి'లో శనివారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. కూలీలకు నీడ కోసం టెంట్లు, తాగునీరు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా పట్టించుకోవడం లేదని వార్త రావడంతో అధికారులు వాటిని ఏర్పాటు చేశారు. వనపర్తి జిల్లా అమరచింత మండలం పామిరెడ్డిపల్లి గ్రామ శివారులోని భీమా కాల్వ వద్ద పని చేస్తున్న కూలీలకు నీడ కోసం టెంటు, తాగునీటిని ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. కూలీలకు అసౌకర్యం కలుగకుండా చూస్తామని ఎంపీడీవో శ్రీనివాసులు 'ఆంధ్రజ్యోతి'తో తెలిపారు. మండల పరిధిలోని చంద్రఘడ్ గ్రామంలో పర్యటించి జిల్లా అదనపు కలెక్టర్ కూడా ఉపాధి హామీ కూలీలకు కల్పించే సౌకర్యాలపై ఆరా తీసినట్లు సమాచారం.

- అమరచింత


పామిరెడ్డిపల్లిలో అందజేసిన ఓఆర్ఎస్ ప్యాకెట్లు చూపుతున్న కూలీలు


అమరచింత మండలం కొంకనివానిపల్లి గ్రామంలో కూలీలకు నీడ కోసం వేసిన టెంటు


జరిమానా విధిస్తున్న అధికారులు

హోటళ్లలో తనిఖీలు

- కుళ్లిన ఆహారం.. అపరిశుభ్ర వాతావరణం
- శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు అందజేత

మహబూబ్‌నగర్, మార్చి 23: మహబూబ్‌నగర్ పట్టణంలోని పలు హోటళ్లలో మునిసిపల్ కమిషనర్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో శనివారం తనిఖీలు నిర్వహించారు. మోడ్రన్ బేకరీ, ఖాద్రి, నయాబ్, సింధూ హోటళ్లతో పాటు పిస్తా హౌస్‌లో తనిఖీలు చేసి, శాంపిల్స్ సేకరించారు. పలు హోటళ్లలో అపరిశుభ్ర వాతావరణం, కుళ్లిన ఆహారాన్ని గమనించిన అధికారులు జరిమానాలు విధించారు. మోడ్రన్ బేకరీకి రూ.5,000, ఖాద్రి హోటల్‌కు రూ.3,000, నయాబ్ హోటల్‌కు రూ.3,000 జరిమానా విధించారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు గుర్తించి, వాటిపైనా జరిమానాలు విధించారు. సింధూ హోటల్‌లో కుళ్లిన ఆహారాన్ని గుర్తించి, కలెక్టర్‌కు నివేదిక అందజేశారు. నాణ్యత చెక్ చేయడానికి శాంపిల్స్ ల్యాబ్‌కు పంపించారు. శాంపిల్స్ రిపోర్ట్ ఆధారంగా చర్యలు తీసుకోనున్నారు. తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మనోజ్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జవాన్‌లు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్

- డీఎస్పీ వెంకటేశ్వరరావు
- 46 ద్విచక్ర వాహనాల పట్టివేత

అమరచింత, మార్చి 23: వనపర్తి జిల్లాలో పెరుగుతున్న నేరాలను దృష్టిలో ఉంచుకొని నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం వనపర్తి జిల్లా అమరచింత బీసీ కాలనీలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇద్దరు సీఐలు, ఎనిమిది మంది ఎస్ఐలు, 62 మంది పోలీస్ సిబ్బంది ఇందులో పాల్గొన్నారు. సిబ్బంది మూడు బృందాలుగా విడిపోయి, ఇంటింటికి తిరిగి సరైన పత్రాలు లేని 46 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో రోజు రోజుకు నేరాలు పెరుగుతున్నాయన్నారు. ఎవరైనా దొంగ ద్విచక్ర వాహనాలు విక్రయిస్తే కొనొద్దన్నారు. వాటి పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు. ప్రజలు ఆన్‌లైన్ మోసాలకు దూరంగా ఉండాలన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలని ఆయన కోరారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మాయిలను వేధిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు సీఐ శివకుమార్, అమరచింత ఎస్ఐ సురేష్, ఆత్మకూరు ఎస్ఐ నరేందర్, జిల్లాలోని వివిధ మండలాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


ధ్రువపత్రాలు సరిగా లేని వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు

యువకుడి ఆత్మహత్య

గండీడ్, మార్చి 23 : గండీడ్ మండలం జంగంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు(25) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జక్లపల్లి ఆంజనేయులు(25), అతని భార్య వారం కిందట గొడవ పడ్డారు. దాంతో భార్య పుట్టింటికి వెళ్లింది. దీంతో మనస్తాపానికి గురైన ఆంజనేయులు రెండు రోజుల క్రితం ఇంట్లో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం దుర్వాసన రావడంతో ఇల్లు తెరిచి చూడగా ఆంజనేయులు ఆత్మహత్య చేసుకొని కన్పించాడు. వీరికి ఏడాది బాబు ఉన్నాడు. మృతుడి సోదరి షైబమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తులో ఉంది.

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00	శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00	శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,11.45,2.30,8.00,10.00	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.20,1.30,4.40,7.50,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,1.05,4.10,7.15,10.20
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.35,1.20,4.00,7.30,10.30	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.00,1.10,4.20,7.30,10.40	సినిమాస్ - బాలానగర్ 10.00,1.05,4.10,7.15,10.20
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20,1.30,4.40,7.50,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.00,1.10,4.20,7.30,10.40	సినిమాస్ - చందానగర్ 10.00,1.05,4.10,7.15,10.20

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోమ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కై మాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 2వ వారం

వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

BHUVANESHWARI PICTURES

ఏప్రిల్ 6న బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ప్రసాద్స్ నెక్లెస్ రోడ్ | AMB గచ్చిబౌలి రోడ్ | టివోలి
ఏషియన్ సినీమార్ట్ ఆర్.సి.పురం | ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్

PVR: ఫోరంమాల్ - కూకట్‌పల్లి, సెంట్రల్ - పంజాగుట్ట, ఇన్‌ఆర్బిట్ - మాదాపూర్, ఎల్&టి - పంజాగుట్ట, ఐకాన్ - మాదాపూర్, ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి, ఆట్రియమ్ - గచ్చిబౌలి, ఆర్.కె - బంజారాహిల్స్, ముసారాంబాగ్, ఎర్రమంజిల్, ఎస్2 - మల్లాపూర్

INOX: జివికె - బంజారాహిల్స్, ఎంపి మాల్ - కాచిగూడ, జిఎస్ఎమ్ - మదీనాగూడ, నెక్లస్ - కావాడిగూడ

MIRAJ: శాలిని శివాని - కొత్తపేట, ఎ2ఎ సెంట్రల్‌మాల్ - బాలానగర్, సినీటౌన్ - మియాపూర్, రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి, గీత - చందానగర్

Cinépolis: సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి, డిఎస్ఎల్ - ఉప్పల్, మంత్రా - అత్తాపూర్, సుధ - శాలిబండ

ASIAN: రాధిక - కాప్రా, సినీస్క్వేర్ - ఉప్పల్, ఎమ్ క్యూబ్ - అత్తాపూర్, సినీప్లానెట్ - కోంపల్లి, శివగంగ - గడియన్నారం, స్వప్న - కాటెదాన్, ఎంజేఆర్ ముక్తా ఎ2 - నారపల్లి

ఏషియన్ షాహెన్‌షా చింతల్ | మల్టీప్లెక్స్ విజయలక్ష్మి | ప్లాటినమ్ మూవీ గచ్చిబౌలి
తాళ్లూరి థియేటర్స్ ఇసిఐఎల్ ఎక్స్ రోడ్స్ | జిపిఆర్ కూకట్‌పల్లి

SBK FILMS - 9849761038/9652052424

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఎస్2 70 - వరంగల్	శ్రీనివాస - నర్సాపూర్	తిరుమల 70ఎంఎం - గజ్వేల్
శ్రీదేవి 70 - హన్మకొండ	తిరందాస్ 70 - కరీంనగర్	రినోచ 70ఎంఎం - కారెపల్లి
శ్రీనివాస - కరీంనగర్	శ్రీదేవి 70ఎంఎం - కొత్తకోట	వెంకటేశ్వర 70ఎంఎం - కోదాడ
గీతా - నిజామాబాద్	రామకృష్ణ 70 - నగర్‌కర్నూల్	హరిహర క.మం - జమ్మికుంట
వేణుమాల్ - నిజామాబాద్	భువనేశ్వరి 70 - ఐజా	కృష్ణ టాకీస్ - నందిపేట
సినిమాస్ - ఆర్మూర్	రామకృష్ణ 70 - వనపర్తి	లక్ష్మి టాకీస్ - లింగలఘన్‌పూర్
తిరుమల - మహబూబ్‌నగర్	శ్రీనివాస టాకీస్ - అమంగల్	మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

విజయవంతమైన 3వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15

ఈ నెల 27న గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ బర్త్ డే సందర్భంగా



మీ అభిమాన థియేటర్లలో



నేడే చూడండి
సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,6.00,9.00



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00


లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.15am

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20am	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00am
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.35am	సినిమాస్ - చందానగర్ 4.40pm
ఎస్2 నోమ - మల్లాపూర్ 1.05pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 3.45pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 7.15pm

శ్రీదేవి - హన్మకొండ	హరిహర 70 - జమ్మికుంట	వెంకటరమణ 70 - జడ్చర్ల
పద్మ 70ఎంఎం - సూర్యాపేట	తిరుమల 70 - కరీంనగర్	పరమేశ్వరి 70 - కొత్తగూడెం
సత్యలక్ష్మి 70ఎంఎం - అచ్చంపేట	శ్రీదేవి 70ఎంఎం - కొత్తకోట	మాధవి 70ఎంఎం ఎ/సి - వైరా

కళారత్న మూవీస్ 7815971127/ 9848028739

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.15am

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.25pm	జిఎస్ఎమ్ - మదీనగూడ 1.30pm
ఎస్2నోమ - మల్లాపూర్ 1.15pm	నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.15pm

శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00

ఎస్2 - వరంగల్	శివ సాయి 70ఎ/సి - ఐజా	నేషనల్ 70 ఎ/సి - కల్వకుర్తి	శ్రీనివాస 70 - హుజూర్‌నగర్
వెంకటేశ్వర 70 - కరీంనగర్	వేణుమాల్ - నిజామాబాద్	రామా 70ఎంఎం - వనపర్తి	వెంకటరమణ 70 - జడ్చర్ల
సాయిరాం 70 - ఖమ్మం	నటరాజ్ 70 - నిజామాబాద్	పిఎన్ఎస్ 70ఎంఎం - నల్గొండ	సాయిబాబా 70 - శంకర్‌పల్లి
పరమేశ్వరి 70 - కొత్తగూడెం	వెంకటేశ్వర - మహబూబ్‌నగర్	మ్యాట్‌శోక 70 - గోదావరిఖని	కాకతీయ 70 - పరకాల
శ్రీనివాస 70 - నర్సాపూర్	భవాని 70 ఎ/సి - కొత్తకోట	భద్రాద్రి 70 - భువనగిరి	శ్రీనివాస 70 - జగిత్యాల
			సూర్య క.మం - నెక్కొండ

NTR CINEMAS 9030161717

SUPER HIT నేడే చూడండి



DISTRIBUTION BY PVR INOX PICTURES

గిరిజన సంక్షేమ విద్యార్థులు.. క్రీడల్లో మెరికలు

- వివిధ క్రీడల్లో రాష్ట్ర స్థాయికి ఎంపిక
- చదువుతో పాటు క్రీడల్లోనూ రాణింపు
- కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక
- ప్రైవేట్ పాఠశాలల్లో పీఈటీలుగా విధుల నిర్వహణ



మన్ననూరులోని గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాల

మన్ననూర్, మార్చి 23 : నల్లమల ప్రాంతంలోని గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు క్రీడల్లో ప్రత్యేక ప్రతిభను చాటుతున్నారు. ఓవైపు చదువులో రాణిస్తూనే మరోవైపు క్రీడల్లో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగే క్రీడల్లో ప్రాతినిధ్యం వహిస్తూ విద్యాశాఖ, క్రీడా ఉన్నతాధికారుల మన్ననలు పొందుతున్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో పాఠశాల నుంచి 15 మంది రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికై ప్రతిభ చాటారు. చాలామంది విద్యార్థులు పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన తర్వాత ఇంటర్, డిగ్రీ, ఆపై చదువులు చదివి క్రీడల్లో ఉన్న మక్కువతో రాష్ట్ర స్థాయిలో రాణిస్తున్నారు. ఆయా క్రీడల్లో పొందినటువంటి సర్టిఫికెట్లను ఉపయోగించుకొని క్రీడా రిజర్వేషన్, ఎస్టీ రిజర్వేషన్ కోటాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధిస్తున్నారు. పలువురు పీఈటీ కోర్సులు చదివి పలు ప్రైవేటు పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేస్తూ, ప్రభుత్వ పీఈటీ పోస్టుల కోసం ఎదురు చూస్తున్నారు.

కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు వీరే..

ఇటీవలి కాలంలో వెలువడిన కానిస్టేబుల్ ఫలితాల్లో మన్ననూరు గిరిజన సంక్షేమ పాఠశాలలో చదివిన గిరిజన విద్యార్థుల్లో ఆరుగురు ఉద్యోగాలు సాధించారు. వీరిలో బక్కలింగాయపల్లి గ్రామానికి చెందిన కే.నరేష్, గోపాల్, అక్కారం గ్రామానికి చెందిన అఖిల, చిట్లంకుంటకు చెందిన రమేష్, టీకే లక్ష్మాపూర్‌కు చెందిన ఆర్.రమేష్, ఎర్రారంతండాకు చెందిన మంజుల ఉన్నారు. అంతేకాకుండా గతంలో చాలామంది కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు.

ఈ ఏడాది రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రాతినిధ్యం వహించిన విద్యార్థులు

పాఠశాలలో ప్రతీరోజు ఆటల పీరియడ్‌లో అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, టెన్నికాయిడ్ వంటి క్రీడల్లో పీఈటీలు విద్యార్థులకు తర్ఫీదునిస్తుంటారు. అదే విధంగా ప్రతీయేటా జరిగే మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి, ఆపై స్థాయి పోటీలకు విద్యార్థులను తీసుకెళ్తుంటారు. విద్యార్థులకయ్యే రవాణా, భోజన ఖర్చులను క్రీడా నిధుల నుంచి వినియోగిస్తున్నారు. క్రీడా సామగ్రిని ప్రతీయేటా కొనుగోలు చేస్తుంటారు. ఈ యేడాది భానునాయక్, విష్ణు, చందన్‌సింగ్, అపూర్వ, నితిన్, సిద్ధు, చరణ్, అనూష, ఉష, దివ్య, మధులత, మంజుల తదితరులు రాష్ట్ర స్థాయి కబడ్డీ, రింగ్‌బాల్, అథ్లెటిక్, వాలీబాల్, షాట్‌పుట్, డిస్కస్‌త్రో, జావెలిన్‌త్రో వంటి క్రీడల్లో ప్రతిభ చాటి సర్టిఫికెట్లు, షీల్డులను అందుకున్నారు.

క్రీడా మైదానాన్ని అధునాతనంగా తీర్చిదిద్దాలి



పాఠశాల ఆవరణలోని క్రీడా మైదానాన్ని అధునాతన హంగులతో తీర్చిదిద్దాలి. కబడ్డీ, వాలీబాల్, టెన్నికాయిడ్, ఖోఖో కోర్టులను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలి. క్రీడల అభివృద్ధికి కేటాయిస్తున్న రూ.పది వేలు సరిపోవడం లేదు. మరిన్ని నిధులను పెంచాలి.

- మూడావత్ చంద్రకళ, పీఈటీ, మన్ననూరు గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాల

క్రీడా కోచ్ అవ్వాలన్నదే ఆశయం



క్రీడలంటే నాకు చాలా ఇష్టం. భవిష్యత్‌లో క్రీడా కోచ్‌గా ఎదగాలన్నదే ఆశయం. భవిష్యత్‌లోనూ క్రీడల్లో నిత్య సాధన చేసి అనుకున్నది సాధించి తీరుతా. ప్రస్తుతం పదో తరగతి పూర్తయింది. ఇక్కడి క్రీడా శిక్షణను ఉపయోగించుకుంటా.

- భానునాయక్, పదవ తరగతి, డిస్కస్‌త్రో, షాట్‌పుట్ త్రో, అథ్లెటిక్ ప్లేయర్

ఎస్సై కావాలని ఉంది



చదువులో ప్రతిభ చాటుతూనే ఖాళీ సమయంలో క్రీడల్లో రాణించడం అలవాటు చేసుకున్నా. భవిష్యత్‌లో ఎస్సై కావాలనే లక్ష్యంతో చదువు, క్రీడలకు సమ ప్రాధాన్యం ఇస్తూ ముందుకెళ్తున్నా.

- మంజుల, పదో తరగతి, అండర్-16 రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడాకారిణి

పీటీ ఉష ఆదర్శం



ప్రముఖ క్రీడాకారిణి పీటీ ఉషను ఆదర్శంగా తీసుకొని లాంగ్‌జంప్, పరుగుపందెంలో నిత్యసాధన చేస్తున్నా. పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది. జాతీయ స్థాయి క్రీడాకారిణిగా రాణించడమే లక్ష్యంగా ఎంచుకున్నా.

- ఉష, పదో తరగతి, లాంగ్‌జంప్ అండర్-16 క్రీడాకారిణి

బావిలో పడి విద్యార్థి మృతి



భూపతిగౌడ్ (ఫైల్)

అయిజ టౌన్, మార్చి 23 : స్నానానికి వెళ్లి పూడికలో ఇరుక్కుని ప్రమాదవశాత్తు విద్యార్థి మృతి చెందిన సంఘటన జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మండలం చిన్నతాండ్రపాడు గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దేవేందర్‌గౌడ్, జయలక్ష్మి దంపతుల కుమారుడు భూపతిగౌడ్(17) ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. శనివారం కేశవరం గ్రామ శివారులో ఈదులు ప్రారంభోత్సవానికి వెళ్లాడు. పూజ కార్యక్రమం చేయాలని పెద్దలు చెప్పడంతో పక్కనే ఉన్న బావిలో స్నానానికి వెళ్లాడు. బావిలో దూకడంతో ఈత వచ్చినా పూడికలో ఇరుక్కొని మృతి చెందాడు. కుమారుడి రాక ఆలస్యం కావడంతో కుటుంబీకులు బావి వద్దకు వెళ్లి చూసే పూడికలో ఇరుక్కొని మృతి చెందినట్లు గుర్తించారు. విద్యార్థి మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ఉప్పునుంతల, మార్చి 23 : ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకొన్న సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం పెనిమిళ్ల గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కుంచపు తిరుపతయ్య(60) ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెందిన శనివారం రాత్రి ఇంటిపైన ఉన్న రేకుల గదిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య రామేశ్వరమ్మతో పాటు, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

భార్యతో గొడవ పడి, క్షణికావేశంలో...



దేవులా(ఫైల్)

భూత్పూర్ : భార్యతో గొడవ పడి క్షణికావేశంలో ఓ భర్త ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మునిసిపాలిటీలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భూత్పూర్ మునిసిపాలిటీ పరిధిలోని మిర్యాతండాకు చెందిన లావుడ్యా దేవుల(41) గత 20 ఏళ్ల క్రితం భార్య లక్ష్మీతో కలిసి బతుకుదెరువు నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్లాడు. అక్కడ భార్యాభర్తలిద్దరూ కూలీ పనులు చేసుకొని జీవిస్తున్నారు. నెలరోజుల క్రితం దేవుల భార్య లక్ష్మీతో గొడవ పడి సొంత గ్రామమైన మిర్యాతండాకు వచ్చాడు. శనివారం తెల్లవారుజామున సొంత ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య లక్ష్మీ, ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసినట్లు వారు వివరించారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

నాగర్‌కర్నూల్ క్రైం, మార్చి 23 : చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని తూడుకుర్తి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై గోవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బైకాని సుధాకర్(35) ఈనెల 21న ఇంటి నుంచి వెళ్లి గ్రామ శివారులోని నాగిరెడ్డికుంటలో చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కుంటలో పడి మృతి చెందాడు. ఘటనపై మృతుని భార్య అనిత శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎలుగుబంటి దాడిలో ఉద్యోగికి తీవ్ర గాయాలు

- తప్పిన ప్రాణాపాయం



శత్రజ్ఞలాల్‌కు చికిత్స చేస్తున్న వైద్యుడు

దోమలపెంట, మార్చి 23 : నలమల ప్రాంతం అమ్రాబాద్ అభయారణ్యం దోమలపెంటలో శుక్రవారం రాత్రి ఎలుగుబంటి దాడిలో జేపీ కంపెనీ ఉద్యోగికి తీవ్ర గాయాలయ్యాయి. ఎఫ్‌ఆర్‌వో గురుప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణానది ఒడ్డున ఉన్న హెలిపాడ్ వద్ద శుక్రవారం రాత్రి జేపీ కంపెనీ వారు ఎస్‌ఎల్‌బీసీ సొరంగపు పనులు చేపడుతున్నారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న కంపెనీ ఉద్యోగి శత్రజ్ఞలాల్ ఫోన్‌లో మాట్లాడుకుంటూ వస్తుండగా ఎలుగుబంటి అతనిపై దాడి చేసింది. శత్రజ్ఞలాల్ అరుపులు విన్న కంపెనీ కార్మికులు జీపులో వెళ్లి కేకలు వేయడంతో ఎలుగుబంటి సదరు వ్యక్తిని వదిలేసి అటవీ ప్రాంతంలోకి పరుగులు తీసింది. శత్రజ్ఞలాల్‌కు చేతి, తొడలు, వీపు భాగంలో తీవ్ర గాయాలు కావడంతో స్థానిక ఆసుపత్రిలో ప్రథమచికిత్స అనంతరం కర్నూల్ జిల్లా సున్నిపెంట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించాం. ప్రస్తుతం అతని ఆరోగ్యం బాగానే ఉందని, బాధితునికి ఆర్థిక సహాయం అందిస్తామని ఎఫ్‌ఆర్‌వో పేర్కొన్నారు.

తేనెటీగల దాడి

హన్వాడ, మార్చి 23 : మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ పోలీస్‌స్టేషన్ సమీపంలో తేనెటీగలు పలువురిపై దాడి చేశాయి. శనివారం మధ్యాహ్నం ఒక్కసారిగా తేనెటీగలు మనుషులపైకి వచ్చాయి. వాటి నుంచి తప్పించుకునేందుకు ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్డుపై నడుచుకుంటు వెళ్తున్న వారిని సైతం అవి వదలలేదు. దుకాణాల్లోకి వస్తాయని కొందరు షాపులను మూసివేశారు. తేనెటీగల దాడిలో ఓ కానిస్టేబుల్‌తో పాటు, ఐస్‌క్రీం అమ్మే వ్యక్తికి గాయాలయ్యాయి. కొందరు వాహనాలను వదిలి తేనెటీగల నుంచి తప్పించుకున్నారు. అరగంట పాటు అటుగా వెళ్లాలంటే ప్రజలు భయపడ్డారు.

యువకుడి అదృశ్యం, కేసు నమోదు

రాజాపూర్, మార్చి 23 : మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండలం చొక్కంపేట గ్రామానికి చెందిన యువకుడు అదృశ్యమయ్యాడు. ఎస్సై రవి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన యాదయ్య(23) బుధవారం రాత్రి వ్యక్తిగత పనులు ఉన్నాయని ఇంట్లో వారికి చెప్పి బయటకు వెళ్లాడు. శనివారం వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు చుట్టుపక్కల గ్రామాల్లో వెతికారు. ఆచూకీ లభ్యం కాకపోవడంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వివాహిత అదృశ్యం

రాజాపూర్, మార్చి 23 : మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన వివాహిత శుక్రవారం మధ్యాహ్నం అదృశ్యమైనట్లు ఎస్సై రవి తెలిపారు. కుటుంబీకులు ఆమె ఆచూకీ కోసం వెతికినా జాడ కానరాకపోవడంతో వివాహిత తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

పొలం వివాదంలో ముగ్గురిపై కేసు నమోదు

గద్వాల, మార్చి 23 : జోగుళాంబ గద్వాల జిల్లా పరిధిలోని జమ్మిచేడు గ్రామ శివారులో పొలం వివాదంలో శనివారం ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. రూరల్ ఎస్సై పర్వతాలు తెలిపిన వివరాల ప్రకారం.. జమ్మిచేడు గ్రామ శివారులోని సర్వే నెం.283/ఇ2లో ఓంశాంతి (ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం) సంస్థ వారికి రెండు ఎకరాల భూమి ఉంది. కొన్నేళ్లుగా వీరే పొజిషన్‌లో ఉన్నారు. పక్కనే ఉన్న పొలం యజమాని కురువ నాగేష్, ఆంజనేయులు, గోపమ్మలు తమకు కొంత భూమి వస్తదంటూ కొన్నిరోజుల నుంచి ఓంశాంతి సంస్థను వేధిస్తున్నారు. శనివారం ఓంశాంతి సంస్థ వారు భూమిలో నిర్మాణ పనులు చేస్తుండగా పైముగ్గురు అడ్డగించి సిబ్బందిని దుర్భాషలాడారు. సంస్థకు చెందిన నర్మద ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సారా స్వాధీనం, ఒకరిపై కేసు

పెద్దకొత్తపల్లి, మార్చి 23 : నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం చంద్రబండతండా నుంచి సారా తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి తెలిపారు. శనివారం తండా నుంచి ఎనిమిది లీటర్ల సారాను బైక్‌పై తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

మామిడి చెట్లను నరికివేసిన దుండగులు

కోడేరు, మార్చి 23 : నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలం ఎత్తం గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు ఓ రైతుకు చెందిన మామిడి చెట్లను నరికివేశారు. స్థానికులు, బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి తన వ్యవసాయ పొలంలో నాలుగు సంవత్సరాల కింద మూడెకరాల్లో మామిడి చెట్లను సాగు చేసుకున్నాడు. శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పొలంలోకి ప్రవేశించి 24 మామిడి చెట్లను నరికేశారు. శనివారం బాధిత రైతు పొలానికి వెళ్లి చూడగా నరికివేసిన చెట్లను చూసి రోదించాడు. వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు రైతు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

అలంపూర్ చౌరస్తా, మార్చి 23 : జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలం అలంపూర్ చౌరస్తా సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు.

స్థానికులు, జాతీయ రహదారి సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలు జిల్లా గెట్టిపాడు గ్రామానికి చెందిన వెంకటేష్ అనే వ్యక్తి కర్నూలు నుంచి అలంపూర్ చౌరస్తాకు బైక్‌పై వస్తుండగా హెచ్‌పీ గ్యాస్ గోడౌన్ ఎదురుగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో వెంకటేష్ తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం తెలుసుకున్న సిబ్బంది క్షతగాత్రున్ని పెట్రోలింగ్ వాహనంలో కర్నూలు ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతడు చికిత్స పొందుతున్నట్లు హైవే సిబ్బంది తెలిపారు.

బైక్‌ను ఢీకొన్న కారు.. ఇద్దరికి..

మిడ్జిల్, మార్చి 23 : మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలం రాణిపేట గ్రామంలోని కల్వకుర్తి-జడ్చర్ల ప్రధాన రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి.

ఎస్సై ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం.. మిడ్జిల్ మండలం వల్లభరావుపల్లి గ్రామానికి చెందిన క్యాతపోగు వెంకటేష్, రామస్వామిలు బైక్‌పై గ్రామం నుంచి మిడ్జిల్ వైపు వెళ్లేందుకు ప్రధాన రోడ్డుపైకి వాహనాన్ని మలుపుడంతో జడ్చర్ల నుంచి కల్వకుర్తికి వెళ్తున్న ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సుదర్శన్‌రెడ్డి కారులో వస్తూ వెనుక నుంచి వీరిని ఢీకొన్నాడు. ప్రమాదంలో బైక్‌పై ఉన్న రామస్వామి కాలు విరిగింది. వెంకటేష్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఎస్సై తెలిపారు. ఇద్దరిని అంబులెన్స్‌లో ఎస్వీఎస్ ఆస్పత్రికి తరలించగా ప్రథమచికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు వివరించారు. బాధిత కుటుంబానికి చెందిన అంజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాట్లు ఎస్సై తెలిపారు.

ద్విచక్ర వాహనాలు ఢీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు

ఉప్పునుంతల, మార్చి 23 : ఎదురెదురుగా వచ్చిన రెండు బైకులు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద శనివారం రాత్రి చోటు చేసుకుంది.

గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. కంసానిపల్లి తండాకు చెందిన శివ అచ్చంపేట నుంచి బైక్‌పై కంసానిపల్లికి వెళ్తుండగా, నడింపల్లి గ్రామానికి చెందిన శ్రీశైలం ఉప్పునుంతల నుంచి బైక్‌పై అచ్చంపేట వైపు వెళ్తూ ఉప్పునుంతల విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాదంలో శివ తలకు తీవ్ర గాయాలు కాగా, శ్రీశైలం చేతికి గాయాలయ్యాయి. ఇద్దరినీ 108లో అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్థులు తెలిపారు.

రెండు కార్లు ఢీకొని ఎనిమిది మందికి..

మన్ననూర్, మార్చి 23 : నాగర్‌కర్నూల్ జిల్లా నల్లమల అభయారణ్య ప్రాంతంలోని శ్రీశైలం హైదరాబాద్ రహదారిపై ఘాట్‌రోడ్డులో రెండు కార్లు ఢీకొన్న ఘటనలో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే..

మహారాష్ట్రకు చెందిన ఆరుగురు వ్యక్తులు వివిధ పుణ్యక్షేత్రాల సందర్శనలో భాగంగా శనివారం కర్ణాటకలోని గంగాపూర్ నుంచి శ్రీశైలం వెళుతుండగా, కొల్లాపూర్‌కు చెందిన వ్యక్తులు శనివారం శ్రీశైలం నుంచి తిరిగి వస్తున్న క్రమంలో వీరిద్దరి కార్లు ఢీకొన్నాయి. అమ్రాబాద్ మండలం దారవాగు బేస్ క్యాంపు వద్ద గల ఘాట్‌రోడ్డు మలుపు వద్ద అదుపు తప్పి ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో కొల్లాపూర్‌కు చెందిన బాలకిష్టమ్మ, మల్లేష్, పద్మ, చిన్నారులు ప్రణీత్, జానప్రసూన, మాధురిలకు తీవ్రంగా గాయాలయ్యాయి. మహారాష్ట్రకు చెందిన ఇన్నోవా కారులో వీరందరూ సీటు బెల్టు ధరించి ఉండడం.. ఎయిర్ బెలూన్లు తెరుచుకోవడంతో వీరికి ప్రమాద తీవ్రత తగ్గినట్లయింది. మహారాష్ట్రకు చెందిన సురేష్ పాటిల్, మనోహర్ పారికర్, పండరీనాథ్‌లకు స్వల్పగాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108కి ఫోన్ చేయగా సమయానికి అందుబాటులో లేకపోవడంతో అటవీ శాఖ పెట్రోలింగ్ వాహనంలోనే మన్ననూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమచికిత్స నిర్వహించారు. అనంతరం వారిని మెరుగైన వైద్యం కోసం 108లో అచ్చంపేట సివిల్ ఆసుపత్రికి తరలించారు.

ద్విచక్ర వాహనం పైనుంచి కిందపడి చెంచు యువకుడికి..

నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల పరిధిలోని గుండం ఘాట్ రోడ్డు వద్ద ద్విచక్ర వాహనం నుంచి కిందపడిన ఓ చెంచు గిరిజన యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి.

వివరాల్లోకి వెళితే.. లింగాల మండలం అప్పాపూర్ పెంటకు చెందిన తోకల చిన్నఈదయ్య మన్ననూరు నుంచి అప్పాపూర్ వైపు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా గుండం ఘాట్ రోడ్డు వద్ద వాహనం అదుపు తప్పి చెట్టుకు ఢీకొట్టి కిందపడ్డాడు. దీంతో తలకు బలమైన గాయమై తీవ్ర రక్తస్రావమైంది. అటవీ శాఖ పెట్రోలింగ్ వాహనంలో గాయపడిన అతడిని అచ్చంపేట సివిల్ ఆసుపత్రికి తరలించారు. ప్రథమచికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

విద్యుత్‌శాఖ అధికారులకు షోకాజ్ నోటీసులు

- శంకరాయపల్లి తండా ఘటనపై విజిలెన్స్ విచారణ
- ముగ్గురు డీఈలు, ఏడీఈలకు షోకాజ్ నోటీసులు జారీ చేసిన సీఎండీ

జడ్చర్ల, మార్చి 23 : జడ్చర్ల మునిసిపాలిటీలోని శంకరాయపల్లితండాలో విద్యుత్‌శాఖ సిబ్బంది మోసపూరితంగా వ్యవహరించిన సంఘటనపై ఆ శాఖ జడ్చర్ల డివిజన్‌లో విధులు నిర్వహించిన అధికారులకు సీఎండీ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. నోటీసులు జారీ అయిన విషయాన్ని విద్యుత్‌శాఖ ఇన్‌చార్జి ఎస్‌ఈ రమేశ్ నిజమేనని 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మునిసిపాలిటీ పరిధిలోని శంకరాయపల్లితండాలో ఇళ్లకు సంబంధించి విద్యుత్ బిల్లులు అత్యధికంగా వచ్చాయని, క్షేత్రస్థాయి సిబ్బంది చేతివాటం అంశంపై విద్యుత్ రెగ్యులేషన్ కమిషనర్‌కు తండావాసులు 2023 ఫిబ్రవరి నెలలో ఫిర్యాదు చేశారు. తండావాసుల ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అధికారులు 2023 మార్చి నెలలో విచారణ చేపట్టారు. కాగా, ప్రతీనెల తండావాసులు బిల్లులు చెల్లించినా, 2022 నవంబరు నెలలో ఒక్కో మీటరుకు రూ.ఒక లక్షా 10 వేలు, రూ.83 వేలు, రూ.70 వేలు, రూ.66 వేలు, రూ.60 వేలు ఇలా అత్యధికంగా బిల్లులు వచ్చాయని తేల్చారు. కొత్తమీటరు ఏర్పాటు చేస్తే బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఉండదంటూ క్షేత్రస్థాయి సిబ్బంది ఒక్కో మీటరుకు రూ.ఐదు వేల నుంచి రూ.10వేల వరకు తండావాసులతో డిమాండ్ చేసినట్లుగా విచారణలో గుర్తించారు. నివేదికలను ఉన్నతాధికారులకు నివేదించగా, మళ్లీ ఒక సంవత్సరం తర్వాత ఆ నివేదికలు తెరపైకి వచ్చాయి. విచారణ అధికారుల నివేదికల మేరకు తాజాగా జడ్చర్ల డివిజన్‌లో విధులు నిర్వహించిన ముగ్గురు డీఈలు సంజీవ్‌రెడ్డి, నరసింహారెడ్డి, కృష్ణమూర్తి, ఏడీఈలు థౌర్యానాయక్, శ్రీనివాసులు, సుధలకు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. కాగా, మీటరు రీడింగ్ అంశంలో అవకతవకలు జరిగిన సంఘటనపై విద్యుత్ శాఖ డీఈలు, ఏడీఈలకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం విద్యుత్ శాఖలో రాష్ట్రంలోనే మొట్టమొదటి పర్యాయం కావడం గమనార్హం.

కాంగ్రెస్‌లో చేరిన ఎంపీపీ



ఎంపీపీ విజయకు కాంగ్రెస్ కండువా వేస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ, మార్చి 23 : నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ ఎంపీపీ విజయ శనివారం కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన విజయ స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌ల సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జయప్రకాష్, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు వెంకటమ్మ, పీఏసీఎస్ డైరెక్టర్ సంజీవ్‌కుమార్, గోపాల్‌నాయక్, జంగయ్యయాదవ్, జైపాల్‌నాయక్, రాంకోటి తదితరులున్నారు.

అమరచింత పెద్ద చెరువు వద్ద నీటి కుక్కల హల్‌చల్

- రోజుకు 60 కేజీల చేపలను తింటున్నవైనం
- మత్స్యకారులకు లక్షల్లో నష్టం
- స్పందించని ఫారెస్టు అధికారులు



అమరచింత పెద్ద చెరువు వద్ద కనిపిస్తున్న నీటి కుక్క

అమరచింత, మార్చి 23 : వనపర్తి జిల్లా అమరచింత పెద్ద చెరువును డజన్‌కు పైగా నీటి కుక్కలు ముట్టడించాయి. పక్షం రోజులుగా చెరువు వద్ద నీటి కుక్కలు హల్‌చల్ చేస్తు చేపలను చంపి తిని వేస్తుండడంతో మత్స్యకారులు బెంబేలెత్తుతున్నారు. దాదాపు 12కు పైగా కుక్కలు నీటిలో తిరుగుతున్నాయి. ఐదు కేజీల బరువు ఉండే ఒక్కో చేప చొప్పున ప్రతీరోజు 60 కిలోల చేపలను ఈ కుక్కలు చంపి తింటున్నాయని వారు వాపోతున్నారు. ఇప్పటికే నీటి కుక్కల కారణంగా లక్షల్లో తమకు నష్టం వాటిల్లిందని మత్స్యకారులు పేర్కొన్నారు. 15 రోజులుగా తామంతా కలిసి కట్టెలతో, వివిధ శబ్దాలు చేస్తూ నీటికుక్కలను తరిమినా మళ్లీ పదేపదే అవి వస్తున్నాయని వారు వాపోయారు. ఫారెస్టు అధికారులు స్పందించి నీటి కుక్కలను చెరువులో నుంచి తరలించాలని వారు కోరుతున్నారు.

వాహనాల తనిఖీలో నగదు పట్టివేత



డబ్బులు అందజేస్తున్న ఎస్సై తిరుపాజీ

పెబ్బేరు, మార్చి 23 : పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రం జాతీయ రహదారి సమీపం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద శనివారం వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి నుంచి రూ. 54వేల నగదును పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. నగదుకు సంబంధించిన ఆధారాలు చూపడంతో వాటిని పైఅధికారులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

పట్టుబడిన సొమ్ము వెనక్కి..

బాలానగర్ : మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలంలో వాహనాల తనిఖీల్లో భాగంగా పట్టుబడ్డ నగదును పోలీసులు బాధితులకు అందించారు. ఎస్సై తిరుపాజీ తెలిపిన వివరాల ప్రకారం.. జోగుళాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలానికి చెందిన నరేష్‌కుమార్‌శెట్టికి సంబంధించిన రూ.51,600, మల్దకల్ మండలానికి చెందిన కురువ నర్సింహులుకు సంబంధించి రూ.70 వేలు మంగళవారం నిర్వహించిన వాహనాల తనిఖీలో పట్టుబడ్డాయి. ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో పట్టుబడ్డ నగదును ఆరోజు సీజ్ చేసినట్లు ఎస్సై చెప్పారు. శనివారం బాధితులు సరైన ధ్రువపత్రాలు తీసుకురావడంతో పరిశీలించి వారి డబ్బును వారికి అందించినట్లు ఎస్సై వివరించారు.

ఇసుక డంపు సీజ్

బాలానగర్, మార్చి 23 : మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలంలోని మోతిఘనపూర్ గ్రామంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు రాత్రివేళల్లో అక్రమంగా ఇసుకను తరలించి నిల్వ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఆర్ఐ వెంకట్రామిరెడ్డి శనివారం ఘటనా స్థలానికి చేరుకొని ఇసుక నిల్వలను టిప్పర్ ద్వారా బాలానగర్ తహసీల్దార్ కార్యాలయానికి తరలించి సీజ్ చేశారు. ఇసుక నిల్వలను ఈనెల 26 లేదా 27న వేలంపాట ద్వారా విక్రయిస్తామని ఆర్ఐ తెలిపారు.

గొర్రెలు చోరీ

కృష్ణ, మార్చి 23 : నారాయణపేట జిల్లా కృష్ణ మండలం అలంపాలి గ్రామంలో 25 గొర్రెలు చోరీకి గురయ్యాయి. గ్రామానికి చెందిన చేగుంట మళప్ప తన 25 గొర్రెల మందను గ్రామ శివారులో నిలిపి ఇతరులతో కలిసి అక్కడే పడుకున్నాడు. అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని 15 మంది వ్యక్తులు ఓ డీసీఎంలో వచ్చి గొర్రెల మందను వాహనంలో నింపి తీసుకెళ్తుండగా లేచి వెంబడించానన్నారు. దుండగులు ఆయుధాలు చూపుతూ వెళ్లిపోయారని వాపోయాడు. వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.

గొర్రెల దొంగతనానికి పాల్పడిన వ్యక్తుల అరెస్ట్

- రిమాండ్‌కు తరలింపు

పెబ్బేరు, మార్చి 23 : వనపర్తి జిల్లా పెబ్బేరు మండల పరిసర ప్రాంతాల్లో గొర్రెల దొంగతనానికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను శనివారం పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఎస్ఐ హరిప్రసాద్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కర్నూల్ జిల్లా నందికొట్కూరు ప్రాంతానికి చెందిన కావేటి శ్రీనివాసులు పానగల్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన రామాంజీ, ఎల్లస్వామి వీరితో పాటు మరో ముగ్గురు వ్యక్తులతో కలిసి మండలంలో అయ్యావారిపల్లి, రంగాపురం తదితర ప్రాంతాల్లో గొర్రెల దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. వారిని శనివారం పెబ్బేరు సంతలో పట్టుకుని వారి నుంచి రూ.1,55,000 నగదు, బొలెరో వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. కాగా దొంగతనానికి పాల్పడిన వ్యక్తుల్లో మరో ముగ్గురు పరారీలో ఉన్నారని తెలిపారు. పట్టుబడిన ముగ్గురిని వనపర్తి కోర్టులో హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు.

దొంగల ముఠాకు రిమాండ్

కోస్గి రూరల్, మార్చి 23 : రెండురోజులుగా విచారించిన ఆరుగురు దొంగలను రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే.. నారాయణపేట జిల్లా కోస్గి పట్టణంలో మూడురోజుల క్రితం ఓ ఇంట్లో దొంగతనానికి పాల్పడుతూ భరత్‌శర్మ అనే వ్యక్తి పోలీసులకు పట్టుబడ్డాడు. అతన్ని విచారించగా మరో ఐదుగురు అక్కంపల్లి చంద్రశేఖర్, అశోక్, రవి, కాశీం, సందీప్‌ల పేర్లు వెల్లడించాడు. వారిని పట్టుకొని విచారించగా పలు పోలీస్‌స్టేషన్లలో దొంగతనాల కేసులు ఉన్నాయన్నారు. శనివారం కోస్గి మున్సిఫ్‌కోర్టు న్యాయాధికారి ఫర్హీన్‌బేగం ముందు హాజరుపర్చగా 14 రోజుల రిమాండ్‌కు ఆదేశించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో వారిని మహబూబ్‌నగర్ జిల్లా జైలుకు తరలించారు.

'టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి'

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, మార్చి 23: టెట్ పరీక్ష ఫీజును తగ్గించాలని కోరుతు నిరుద్యోగ అభ్యర్థులు శనివారం జిల్లా గ్రంథాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. పోటీ పరీక్షల కోసం చదవడానికే ఇబ్బంది పడుతున్న సందర్భంలో టెట్ పరీక్ష ఫీజును రూ.1000గా నిర్ధారించడం సరికాదన్నారు. పేపర్ 1, పేపర్ 2 పరీక్షలు రాసే అభ్యర్థులకు ఇది మరింత భారంగా మారుతుందని అన్నారు. నామమాత్రపు ఫీజుతో దరఖాస్తులు స్వీకరించి నిరుద్యోగ అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో బాలమురళీకృష్ణ, కర్ణకుమార్, శ్రీనివాస్, అశోక్ కుమార్, బాల్యానాయక్ పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలనకు సహకరించాలి

పాన్‌గల్, మార్చి 23: మండలంలో క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతీ ఒక్కరు సహకరించాలని హెల్త్ అసిస్టెంట్ రాంచందర్ అన్నారు. ప్రపంచ క్షయవ్యాధి నిర్మూలనలో కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని కేతేపల్లిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 నాటికి క్షయ వ్యాధిని సంపూర్ణంగా నిర్మూలించాలని అందుకు ప్రతీ ఒక్కరు బాధ్యతతో సహకరించాలన్నారు. రెండు వారాలకు మంచి దగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు పట్టడం, స్వలప్ప కాలంలో బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలలు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుమనశ్రీ, ఏఎన్ఎం శ్రీలక్ష్మి, ఆశ కార్యకర్తలు సంధ్య, కవిత, ప్రమీల, చినమ్మ, గ్రామస్థులు పాల్గొన్నారు.

పెబ్బేరులో..

పెబ్బేరు 3: ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పట్టణ ప్రజకు ఆరోగ్య సిబ్బందికి క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ 2025 సంవత్సరానికి టీబీ వ్యాధిని సంపూర్ణంగా అంతం చేయాలని ఇందుకు ప్రతీ ఒక్కరు బాధ్యతతో సహకరించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ స్వరూపరాణి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, తిరుపతయ్య పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

ఉదయం పూటనే పనులు చేసుకోవాలి



ఉపాధి పనులను పరిశీలిస్తున్న అదనపు పీడీ నాగేంద్రం

పాన్‌గల్, మార్చి 23: జాతీయ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు ఉదయం ఏడు గంటల వరకు పనుల వద్దకు చేరుకోవాలని అదనపు డీఆర్‌డీవో నాగేంద్రం అన్నారు. శనివారం మండలంలోని కేతేపల్లిలో చేపడుతున్న ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండల తీవ్రమవుతున్నందుకు కూలీలు ఏడు గంటల నుంచి 11:30 గంటల లోపు పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీలోని మొక్కలను పరిశీలించారు. మొక్కలు ఎండిపోకుండా కాపాడాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ సుభాష్‌నాయుడు, ఎంపీడీవో కోటేశ్వర్, ఏపీవో కురుమయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ భీరయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులను కాపాడుదాం

పాన్‌గల్, మార్చి 23: బాలల హక్కులను కాపాడుకునేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ నరేందర్ అన్నారు. శనివారం మండలంలోని జమ్మాపూర్‌లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న ఉపాధి కూలీలకు బాలల హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహం చేయడం చట్టరీత్యా నేరమని సూచించారు. బాలల అక్రమ రవాణా, లైంగిక వేధింపుల నిరోధక చట్టం, గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ పాత్ర గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఉమాదేవి, మహిళా సంఘం సభ్యులు, ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో...

ఆత్మకూరు : బాలల హక్కులను పరిరక్షించేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని బాలల హక్కుల పరిరక్షణ సమితి సంఘం సభ్యుడు నరేష్ అన్నారు. శనివారం ఆత్మకూరు మండలంలోని బాలకృష్ణాపూర్‌లో ఉపాధి కూలీలకు బాలల చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 14 సంవత్సరాలలోపు బాలలను పనికి పంపకుండా బడికి పంపాలని సూచించారు. అలాగే బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తల్లిదండ్రులు తెలియజేయాలని సూచించారు. బాలల హక్కులను పరిరక్షిస్తామని ఉపాధి కూలీలతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహబూబ్ ఖాన్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వకుంటే సమ్మె తప్పదు

- మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్

వనపర్తి వైద్యవిభాగం, మార్చి 23: ఏడు నెలలుగా వేతనాలు ఇవ్వకుంటే జీవనం ఎలా సాగుతుందని, వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే నిరవధిక సమ్మె తప్పదని మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ హెచ్చరించారు. శనివారం జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రిలోని డీసీహెచ్ఎస్ కార్యాలయ సిబ్బందికి డిమాండ్ నోటీస్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో కొనసాగుతున్న రేవల్లి, ఖిల్లా ఘణపూర్, ఆత్మకూర్, వీపనగండ్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పని చేస్తున్న కార్మికుల జీవితాలు అత్యంత దయనీయంగా మారాయని అన్నారు. వెంటనే ఈ నెల 30 లోగా వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు గంధం శ్రీను, నరసింహ, సామాజిక ఆరోగ్య కేంద్రాల కార్మికులు నారాయణమ్మ, వెంకటమ్మ, పార్వతమ్మ, నిరంజనమ్మ, లక్ష్మమ్మ, సంగీత, సత్తార్, సాయికృష్ణ, మునీందర్, భీమయ్య, బాలరాజు, మైనుద్దీన్, సిద్ధు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీజేపీ

వనపర్తి టౌన్, మార్చి 23: ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పుట్ట ఆంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో బీజేపీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ సీపీఎం నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం కమిటీ నాయకులు డీ కురుమయ్య, మండ్ల రాజు, బాలస్వామి, పరమేశ్వరచారి, గంధం గట్టయ్య, సాయిలీల, భీసన్న, రమేష్, నందిమల్ల రాములు, మద్దిలేటి, త్యాగయ్య గోపాలకృష్ణ, మహేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

రంగనాథుడి రథోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

- నేడు రంగనాథ స్వామి రథోత్సవం



గజవాహనంపై రంగనాథస్వామి ఊరేగింపు

శ్రీరంగాపురం, మార్చి 23: రంగనాథస్వామి రథోత్సవ కార్యక్రమానికి ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయానికి రెండు గాలి గోపురాలను ముస్తాము చేశారు. శనివారం గజ వాహనంపై రంగనాథ స్వామి ఊరేగింపు నిర్వహించారు. ఉగాది వరకు జరిగే జాతర కార్యక్రమానికి ఈ ప్రాంత ప్రజలే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఆలయకమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

దగ్గు అధికంగా ఉంటే వైద్యులను సంప్రదించాలి

- డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాసులు

వనపర్తి వైద్యవిభాగం, మార్చి 23: రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం ఉంటే సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో క్షయవ్యాధి పరీక్షలు చేయించుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాసులు అన్నారు. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో క్షయవ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక రోజులు దగ్గుతో, జ్వరంతో బాధపడుతున్న వారు తెమడ పరీక్ష చేయించుకోవాలన్నారు. పరీక్షల్లో పాజిటివ్ రిపోర్ట్ వచ్చిన రోగులకు ఆరుమాసాల పాటు ప్రభుత్వం ఉచితంగా మందులు అందిస్తుందన్నారు. అంతే కాకుండా పౌష్టికాహారం తీసుకోవడానికి ప్రతీనెల రూ. 500 ఇస్తుందన్నారు. క్షయవ్యాధిని నిర్మూలించేందుకు కృషి చేద్దామన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన వైద్యులకు, టీబీ విభాగ సూపర్‌వైజర్లకు, ఆశ కార్యకర్తలకు ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ వంశీకృష్ణ, వైద్యాధికారులు డాక్టర్ రాకేష్, డాక్టర్ కృష్ణకుమారి, డాక్టర్ జోషి, బాసీద్‌ఖాన్, ఐసీటీసీ కౌన్సిలర్ బండారు శ్రీనివాసులు, ప్రవీణ్, గంధం రత్నం తదితరులు పాల్గొన్నారు.

విషజ్వరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



దంతనూరులో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, మార్చి 23: మదనాపూర్ మండలం దంతనూరు గ్రామంలో ప్రబలిన విషజ్వరాలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. కొన్ని రోజులుగా దంతనూరు గ్రామ ప్రజలు విషజ్వరాలతో బాధపడుతుండడంతో శనివారం కలెక్టర్ వెబెక్స్ మీటింగ్ నిర్వహించి జిల్లా వైద్యశాఖ, రెవెన్యూ శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్‌ను దంతనూరు గ్రామాన్ని సందర్శించి నివేదిక ఇవ్వాల్సిందిగా తెలిపారు. మెడికల్ క్యాంపు నిర్వహించి క్యాంపులో అవసరమైన వైద్య సిబ్బంది 24 గంటల వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సూచించారు. గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టాలని పంచాయతీ రాజ్ అధికారిని ఆదేశించారు. ఇళ్లపైన టైర్లు, పగిలిన కుండలు, కొబ్బరి చిప్పలలో నిలువ నీరు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ దంతనూరు వెళ్లి వైద్య శిబిరాన్ని సందర్శించి రోగులతో మాట్లాడారు. రోగులకు మెరుగైన వైద్యం కోసం డాక్టర్లతో మాట్లాడి తదుపరి చర్యలపై కలెక్టర్‌కు నివేదిక సమర్పించారు. మార్చి 13వ తేదీన గ్రామంలో కొందరికి జ్వరాలు రావడంతో వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, రోగుల నుంచి రక్త నమూనా సేకరించి ల్యాబ్‌కు పంపించి నివేదిక తెప్పించామన్నారు. మలేరియా, టైఫాయిడ్ లక్షణాలు ఉన్నట్లు నివేదిక వచ్చిందన్నారు. తాగునీటిని సైతం పరీక్షలు చేయిస్తే రిపోర్టు సాధారణంగా వచ్చినట్లు నివేదికలో ఇచ్చారు.

వైద్య శిబిరం కొనసాగాలి..

మదనాపురం : వ్యాధులు తగ్గేంత వరకు వైద్య శిబిరం కొనసాగించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని దంతనూరులో చికెన్ గున్యా, వైరల్ ఫీవర్‌తో 15 రోజుల నుంచి ప్రజలు బాధపడుతున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలోని రోగుల ఇంటికి వెళ్లి రోగులతో మాట్లాడారు. అందరూ కోలుకునేంత వరకు గ్రామంలో వైద్య శిబిరం కొనసాగించాలన్నారు. అనంతరం పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగేంద్రమ్మ, డాక్టర్ భవాని, ఆర్ఐ రాజేశ్వరి, ఎంపీవో పుష్ప, హెల్త్ సూపర్‌వైజర్ ప్రమీల, పంచాయతీ కార్యదర్శి విక్రమ్‌గౌడ్, మాజీ సర్పంచు శ్రావణి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అసమాన దేశ భక్తుడు భగత్‌సింగ్

- భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు చిత్రపటాలకు నివాళి అర్పించిన ఎమ్మెల్యే



భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తిటౌన్, మార్చి 23: భారత మాత దాశ్య శృంఖలాలు తెంచడానికి ఉరికొయ్యలను ముద్దాడిన అసమాన దేశ భక్తులు భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురులని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ వద్ద భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల వర్ధంతిని జరుపుకున్నారు. వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అలుపెరుగని పోరాటం సాగించి చిన్న వయస్సులోనే ఉరికంబానికి వేలాడిన భరతమాత ముద్దు బిడ్డలు భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురులని అన్నారు. తెల్లవాడి గుండెల్లో రైళ్ల పరిగెత్తించిన స్వాతంత్ర సమరయోధులకు నివాళి అర్పించడం కూడా గర్వకారణమేనని, అమరవీరుల త్యాగాలను ప్రతీ ఒక్కరు స్మరించుకోవడం దేశభక్తిని చాటుకోవడమేనన్నారు. అదేవిధంగ జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో టీజేఏసీ నాయకులు ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్, గిరి రాజాచారి తదితరులు భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఏఐటీయూసీ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సంయుక్త సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో భగత్‌సింగ్, చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యశీలారెడ్డి, అడ్వకేట్ బుచ్చన్న, రమేష్‌గౌడ్, తిరుపతిరెడ్డి, వెంకటేష్, ఆదిత్య, టీజేఏసీ, ఏఐటీయూసీ సంఘాల నాయకులు ఉన్నారు.

ఇఫ్తార్ విందులో..

దైవత్వంతోనే ముస్లింలు ఉపవాస దీక్షలు చేస్తారని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్‌లో మహమ్మదీయ మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలకు ఖర్జూర తినిపించారు. కార్యక్రమంలో పీసీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, లక్కాకుల సతీష్, రాంరెడ్డి, మధుసూదన్‌గౌడ్, చుక్క రాజు, మైనారిటీ నాయకులు ఉన్నారు.

గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు ఉండొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, మార్చి 23: వేసవిలో గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరా అంశాలపై శనివారం కలెక్టరేట్‌లో జడ్పీ సీఈవో యాదయ్యతో కలిసి డీఆర్‌డీవో, డీపీవో శాఖలతో వెబెక్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 31వ తేదీలోగా గ్రామాల్లో చేతి పంపులు, బోరు బావులకు సంబంధించి మరమ్మతులు చేయించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ప్రజలు తాగునీటి సమస్యల కోసం సంప్రదించేందుకు పంచాయతీ కార్యదర్శి ప్రత్యేకాధికారి, ఎంపీడీవో, ఎంపీవో, ఆర్‌డబ్ల్యూఎస్, అదనపు కలెక్టర్ ఫోన్ నంబర్లు ప్రతీ గ్రామ పంచాయతీ భవనం వద్ద ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలోని పలు మండలాల్లో కూలీల హాజరు శాతం మెరుగు పరచాలని ఆదేశించారు. ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో యాదయ్య, అదనపు డీఆర్‌డీవో నాగేంద్రం, టీపీవో రమణ మూర్తి, డిప్యూటీ సీఈవో రామహేశ్వర్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతతో పని చేయాలి

అమరచింత : అధికారులు గ్రామాలలో పర్యటించి బాధ్యతతో పని చేయాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శనివారం అమరచింత మండలంలోని చంద్రఘడ్ గ్రామంలో పర్యటించి గ్రామంలో తడి పొడి చెత్త కేంద్రం, నర్సరీ, పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు , పంచాయతీ అధికారులు తదితరులు ఉన్నారు.

12 శాతం రిజర్వేషన్ సాధిద్దాం



మాదిగల సమ్మేళన సమావేశంలో మాట్లాడతున్న పిడమర్తి రవి

కొత్తకోట, మార్చి 23: జనాభా దమాషా ప్రకారం మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధించడానికి రాజీలేని పోరాటం చేద్దామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పిడమర్తి రవి పిలుపునిచ్చారు. శనివారం కొత్తకోట మండలంలో నిర్వహించిన మాదిగల సమ్మేళన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 1994లో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో జనాభా దమాషా ప్రకారం ఏడు శాతం రిజర్వేషన్ అడిగితే నేడు తెలంగాణలో అదే జనాభా దమాషా ప్రకారంగానే 12 శాతం రిజర్వేషన్ అడుగుతున్నమన్నారు. ఇతర రాష్ట్రాల కేసు మేరకు సుప్రీంకోర్టు ఏడ శాతం రిజర్వేషన్ అమలు కోసం తీర్పు ఇస్తే తెలంగాణలోని మాదిగలు నష్టపోతారన్నారు. ఆ తీర్పును ప్రభుత్వం పరిగణలోకి తీసుకోకుండా జనాభా దమాషాను లెక్కలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంద కృష్ణమాదిగ హైదరాబాద్‌లో సభ నిర్వహించి నప్పుడు ప్రధాని నరేంద్రమోదీ పాల్గొని వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుకుంటే పది నిమిషాల్లో వర్గీకరణ బిల్లు పాస్ అయిపోతుండేదని ఎందుకు ముందుకు రాలేదో అర్థ కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చుతామని చెపుతున్న బీజేపీ నాయకులు మాదిగలకు ఎలా సహకరిస్తారని ప్రశ్నించారు. సమావేశంలో ప్రవీణ్, ప్రశాంత్, బోయోజ్, గాడీల ప్రశాంత్, న్యాయవాది కృష్ణ, డీలరు శేషన్న, ధనుష్, యాదన్న, గోపాలకృష్ణ, మహేష్, రామలిగం, కిరణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయాలను సాధిద్దాం



పాన్‌గల్‌లో అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సూర్యవంశం రాము, విద్యార్థులు



అమరచింతలో సీపీఐ (ఎంఎల్) ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

పాన్‌గల్, మార్చి 23: భగత్‌సింగ్ ఆశయాలను సాధించేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాల్యానాయక్, సీఐటీయూ మండల అధ్యక్షుడు సూర్యవంశం రాములు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బాలుర వసతి గృహం, మండలంలోని తెల్లరాళ్లపల్లి తండాలో భగత్‌సింగ్, రాజుగురు, సుఖ్‌దేవ్‌ల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా దేశ స్వాతంత్రం కోసం చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన గొప్ప వీరులని అన్నారు. విద్యార్థులు విప్లవ వీరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు శాంతమ్మ, గిరిజన సంఘం నాయకులు బాబునాయక్, సోమ్లనాయక్, చిట్టెమ్మ, అఖిల్, మహేష్, శివరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నంబావిలో..

చిన్నంబావి : దేశభక్తిలో యువత భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వంకా గోపాల్ పిలుపునిచ్చారు. బొల్లారం గ్రామంలో సీపీఐ జెండా కట్టవద్ద సీపీఐ, ఏఐవైఎఫ్ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా వీపనగండ్ల మండలంలోని గోపాల్‌దిన్నె గ్రామంలో రైతు సంఘాల ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు చల్మారెడ్డి, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మదనాపురంలో..

మదనాపురం : నేటి యువత భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి, డీవైఎఫ్ఐ నాయకులు వెంకట్రాములు అన్నారు. మండల కేంద్రంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జగదీష్, మహేష్ కుమార్, మిషేక్, చెన్నయ్య, విష్ణు, కోటేష్, శ్రీనివాసులు, బాలస్వామి పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు : భారతదేశ యువతకు ఆదర్శప్రాయుడు భగత్‌సింగ్ అని సీపీఎం ఆత్మకూరు మండల కార్యదర్శి ఎస్.రాజు అన్నారు. ఆత్మకూరు పట్టణంలోని డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ, మండల నాయకులు రమేష్, ప్రణయ్, భాను, అశోక్, సాయి, మణికంఠ, రాకేష్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ఖిల్లాఘణపురంలో..

ఖిల్లాఘణపురం : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శనివారం కమ్మరి గోపి ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం అమరులైన భగత్‌సింగ్ సేవలను కొనియాడారు. నేటి యువతకు భగత్‌సింగ్ ఆదర్శప్రాయుడని అన్నారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు భూమయ్య బీజేపీ ఓబీసీ జిల్లా కార్యదర్శి ఆశన్న, తోక చంద్రయ్య పాల్గొన్నారు.

కొత్తకోటలో..

కొత్తకోట : కొత్తకోట పట్టణ చౌరస్తాలో శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్, సభ్యులు కురుమన్న, నరసింహ, విజయ్, రాములు యాదవ్, రమేష్, నరేష్, వెంకటేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

అమరచింతలో..

అమరచింత : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తోందని సీపీఎం రాష్ట్ర నాయకులు జాన్‌వెస్లీ, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కొట్టం రమేష్ అన్నారు. శనివారం రాత్రి అమరచింత బస్టాండ్ సెంటర్‌లో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పురవీధులలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సభలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవలా రచయిత యండమూరికి సన్మానం

వనపర్తి రాజీవ్ చౌరస్తా, మార్చి 23: ప్రముఖ నవలా రచయిత యండమూరి వీరేంద్రనాథ్‌ను సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ సన్మానించారు. వనపర్తి పట్టణంలోని ఒక ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ఆయనను కళావేదిక ప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో సాహితీ కళా వేదిక ప్రతినిధులు చంద్రశేఖర్, గణేష్ కుమార్, మద్దిలేటి, భైరోజు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ఖిల్లాఘణపురం, మార్చి 23: మండలంలోని సోలిపురంలోని లక్ష్మీనరసింహ యోగానంద సద్గురుస్వామి వారి 125వ ఆరాధన సహిత లక్షదీపోత్సవ వాల్ పోస్టర్‌ను శనివారం ఆలయ ధర్మకర్తలు జోషి వెంకటేశ్వర శర్మ జోషి గోపాల్ శర్మ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బాలీశ్వర్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు నవీన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి

- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు మధుగౌడ్

వనపర్తి టౌన్, మార్చి 23: జర్నలిస్టుల కోసం జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లాఅధ్యక్షుడు మధుగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం జర్నలిస్టుల డిమాండ్స్ డేను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టులకు భద్రత, రక్షణ, మీడియా స్వేచ్ఛ కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మేఘారెడ్డికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు మాధవరావు, మల్యాల బాలస్వామి, ప్రశాంత్, ఉషన్న, పొర్థారెడ్డి, శ్రీనివాసరావు, జగత్‌పల్లి రాజు, గంధం దినేష్ కాంగ్రెస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

చోరీకి గురైన సొమ్ము రికవరీ

గోపాల్‌పేట, మార్చి 23: మండల కేంద్రంలోని భారతమ్మ ఇంట్లో చోరీ చేసిన నగలను పోలీసులు శనివారం రికవరీ చేశారు. సీఐ నాగభూషణ రావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. గత నెల 18వ తేదీన భారతమ్మ ఇంట్లో చోరీ చేసిన దుండగుల నుంచి సొమ్మును రికవరీ చేశామని సీఐ తెలిపారు. శనివారం ఉదయం 11 గంటల సమయంలో బస్టాండ్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని కానిస్టేబుల్ ఆంజనేయులు పట్టుకొని విచారణ చేయగా అతని వద్ద ఒక వడ్డాణము, కాళ్ల కడియాలు, బంగారు ఉంగరం కనిపించాయి. నిందితుడు చెప్పే మాటలకు పొంతన లేకుండా ఉండడంతో పోలీసులు వెంటనే స్టేషన్‌కు తీసుకువెళ్లి సీఐ నాగభూషణరావు విచారించారు. అనంతరం సీఐ విలేకర్లుతో మాట్లాడుతూ... రేవల్లి మండలం శానాయిపల్లి గ్రామానికి చెందిన ఎరకలి నల్లబోతుల లింగస్వామి గత నెల 18వ తేదీన భారతమ్మ ఇంట్లో దొంగతనం చేసి వెండి బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లాడు. లింగస్వామి వరుసకు సడ్డకుడు బిజినపల్లి మండల కేంద్రానికి చెందిన యుగంధర్‌కు దొంగిలించిన నగలు ఇచ్చాడు. యుగంధర్ వాటిని ఓ ఫైనాన్స్‌లో పెట్టి డబ్బులు తీసుకున్నాడు. నిందితుల నుంచి వందతులాల వెండి వస్తువులు (35 తులాల వడ్డాణం) (15 తులాల కాళ్ల గొలుసులు) రికవరీ చేసుకున్నట్లు సీఐ తెలిపారు. నిందితులు లింగస్వామి, యుగంధర్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. నిందితులను పట్టుకున్న ఎస్ఐ హరిప్రసాద్ కానిస్టేబుల్ ఆంజనేయులు, వంశీ, మధుకర్, రాజేష్‌లను సీఐ అభినందించారు.

పది పరీక్ష కేంద్రాల తనిఖీ

ఖిల్లాఘణపురం, మార్చి 23: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 10 పరీక్షా కేంద్రాలను శనివారం డీఈవో గోవిందరాజులు తనిఖీ చేశారు. పది పరీక్ష కేంద్రాల పరిసరాలను విద్యార్థులకు అందిస్తున్న తాగునీటి వసతిని పరిశీలించారు. పరీక్ష నిర్వహిస్తున్న తీరును పరీక్ష కేంద్రాల చీఫ్ ఎగ్జామినర్‌లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని అన్నారు. పరీక్ష నిర్వహించే సమయంలో జిరాక్స్ సెంటర్స్‌ను మూసివేసి ఉంచాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్‌ను అమలు చేస్తున్నారని అన్నారు.